# దేశాభివృద్ధికి ఉపయోగపడే పరిశోధనలు అవసరం

**పులివెందుల, న్యూస్‌టుడే :** దేశాభివృద్ధికి ఉపయోగపడే సాంకేతిక పరిశోధనలు చేయాలనే లక్ష్యం అవసరమని శాస్త్ర వేత్త దీపాంకర్ చౌదరి అన్నారు. పదో తరగతిలో 9.2 గ్రేడ్ కన్నా మార్కులు ఎక్కువ సాధించిన ఇంటర్మీడియట్ విద్యా ర్థులకు స్థానిక లయోలా డిగ్రీ కళాశాలలో జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న వృత్త్యంతర శిక్షణ (ఇన్‌స్పైర్ ఇంటర్న్‌షిప్ సైన్సు) సెమినార్ శుక్రవారం నాలుగోరోజు కొనసాగింది. డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి విభాగం ఆధ్వ ర్యంలో రాయచోటి, జమ్మలమడుగు, కదరి, లేపాక్షి, ఖాజీ పేట, రామాపురం, వేంపల్లె, ప్రొద్దుటూరు తదితర ప్రాంతా ల్లోని 15 ఇంటర్మీడియట్ కళాశాలల నుంచి 210 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భూకంప ప్రభావంతో పెద్ద భవనాలు కూలిపోవడమే కాక, ప్రాణనష్టం కలుగుతుందన్నారు. భారతదేశంలో భూకంపాలు సంభ వించే ప్రాంతాలను ఎలా గుర్తించవచ్చనే అంశంపై పరిశోధ నలు చేయాలని ఆయన విశ్లేషించారు. భారతదేశం సైన్స్ విభాగంతోనే అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించు కోవాలని వివరించారు. సీసీఎండీ సీని యర్ శాస్త్రవేత్త ఉమాపతి మాట్లాడుతూ ఆధునిక బయోటె క్నాలజీ గురించి వివరించారు. మనుషులు, జంతువులు, మొక్కల్లో వచ్చే వివిధ రకాల వ్యాధుల నివారణకు పరిశోధ నలు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగిన ప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న శాస్త్రవేత్త దీపాంకర్ చౌదరి.. పాల్గొన్న వివిధ ప్రాంతాల విద్యార్థులు